అక్రమ నిర్మాణాలపై జీడబ్ల్యూఎంసీ కొరడా

పోచమ్మమైదాన్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగిస్తున్న సిబ్బంది

గిర్మాజీపేట/పోచమ్మమైదాన్/వరంగల్, జనవరి 23: అక్రమ నిర్మాణాలపై జీడబ్ల్యూఎంసీ కొరడా ఝులిపిస్తున్నది. వరంగల్ చౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఓ షాపింగ్ మాల్ నిర్మాణాలను బల్దియా అధికారులు పోలీసుల సహాయంతో మంగళవారం ఉదయం తొలగించినట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ చౌరస్తాలో ఓ షాపింగ్‌మాల్ యాజమాన్యం బిల్డింగ్ నిర్మాణానికి సిల్ట్ ఫ్లోర్ ప్లస్ అనుమతులు పొంది దానిని కమర్షియల్ అవసరాలకు వినియోగించడమే కాకుండా రోడ్డు వైపు ఉన్న ప్రాంతాన్ని కబ్జా చేసి వాడుకున్నారని తెలిపారు. సెల్లార్ నిర్మాణానికి అనుమతి లేదని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందకుండా ఆక్రమణలు చేపట్టారని, పూర్తి స్థాయిలో అనుమతి తీసుకోనందుకు తొలగించినట్లు పేర్కొన్నారు. మూడు రోజుల్లో నిబంధనల మేరకు పునఃనిర్మాణం జరిగేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే, పోచమ్మ మైదాన్ ఏరియాలోని పలుచోట్ల పార్కింగ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించారు. రిలయన్స్ సమీపంలో ఉన్న బోర్డులు, చిన్న డబ్బాలు, షాపులను తీసివేయించారు. అలాగే, పోచమ్మమైదాన్ నుంచి దేశాయిపేట వరకు ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించనున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ అనధికార నిర్మాణాలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బల్దియాకు సమర్పించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు. మడికొండ, హనుమకొండ, కాశీబుగ్గ, నక్కలగుట్ట, కేయూసీ జంక్షన్, కరీంనగర్ రోడ్డు ప్రాంతాల్లో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వారం రోజుల్లో సవరణలు చేసుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

వర్ధన్నపేట, జనవరి 23: లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్యులు, దవాఖానలపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ హెచ్చరించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని డీసీతండాలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలికలపై వివక్ష చూపొద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, సీడీపీవో శ్రీదేవి, వైద్యులు అనిల్‌కుమార్, జ్ఞానసుందరి పాల్గొన్నారు.

నేడు కు.ని. శిబిరం

వరంగల్: హసన్‌పర్తి పీహెచ్‌సీలో బుధవారం పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల శిబిరం నిర్వహించనున్నట్లు హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు తెలిపారు. 31న లష్కర్‌సింగారం పట్టణ అరోగ్య కేంద్రంలో క్యాంపు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.క్యాంపునకు వచ్చే వారు ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు.

‘ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు’ను రద్దు చేయాలి

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-IV Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Banoth Narasimha S/o Omla @ Humla Resident of H.No. 4-10, Komalakunta Thanda, Narayanapuram, Parvathagiri by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House with open place bearing No. 4-9 and assessment No. 210 to an extent of 140.00 Sq.yds or 117.04 Sq.mts situated at Kambalakunta Thanda, Narayanapuram Village and GP, Rollakal Revenue Village Parvathagiri Mandal of Warangal District, within the limits of Sub Registrar, Wardhannapet is bounded by East: GP CC Road, West: House of Banothu Prasad, West: House of Banothu Narsimha, South: Vadlakonda to Parvathagiri Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

హనుమకొండ చౌరస్తా, జనవరి 23: కేయూలో 25 ఏళ్లుగా పని చేస్తున్న దినసరి వేతన లంసమ్, క్యాజువల్ ఉద్యోగులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా మార్చే కుట్ర జరుగుతున్నదని, ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఆల్ యూనివర్సిటీస్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లా శ్రీనివాస్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేశ్ డిమాండ్ చేశారు. ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ సర్వసభ్య సమావేశం మంగళవారం కేయూలో జరిగింది.

రూ.10, 20 కాయిన్స్ చెల్లుతాయి

ఖిలా వరంగల్, జనవరి 23: రూ. 10, రూ. 20 కాయిన్స్ చెల్లుతాయని, రైల్వే ప్రయాణికులు గమనించాలని సీనీఐ రాజగోపాల్ తెలిపారు. ప్రతి రోజూ టికెట్ల పంపిణీ సమయంలో కాయిన్స్ ఇచ్చినప్పుడు చెల్లవని ప్రయాణికులు గొడవకు దిగుతున్నారన్నారు. టికెట్ల కౌంటర్లలో ఇచ్చే కాయిన్స్‌ను స్వీకరించాలని కోరారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

- **మనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**
- **కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**

ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మడికొండ, జనవరి 23: పీహెచ్‌సీల్లో రోగులకు మెరుగైన సేవలందించాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. కడిపికొండలోని పీహెచ్‌సీని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. రికార్డులు, మెడికల్ స్టోర్, ప్రసవాల గది, పేషెంట్ వార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తున్నారనే వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దవాఖానతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం స్థితిగతులపై నివేదిక ఇవ్వాలని డీఎంహెచ్‌వో సాంబశివరావుకు సూచించారు. ఆమె వెంట కాజీపేట తహసీల్దార్ బావుసింగ్, అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చాటాలి

పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కడిపికొండలోని జడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల పురోగతిని హెచ్‌ఎం, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట డీఈవో అబ్దుల్ హై ఉన్నారు.

సాగుదారుల సహకారంతోనే అభివృద్ధి

రాయపర్తి, జనవరి 23: వేంకటేశ్వర స్వామి ఆలయ భూముల్లో పంటలు సాగు చేసుకుంటున్న రైతుల సహకారంతోనే ఆలయ సమగ్రాభివృద్ధి సాధ్యమని జిల్లా దేవాదాయ ధర్మాదాయ ఉప కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం వెంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరాలయంలో సహాయ కమిషనర్ ఆర్ సునీత, ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డితో కలిసి పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి, ఆలయ అనువంశిక పూజారులు, ఆలయ భూముల సాగుదారులతో సమావేశం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 15 కోట్లతో ఆలయ సుందరీకరణ, విస్తరణ పనులు చేపట్టినందున భవిష్యత్‌లో సన్నూరు ఆలయానికి మహర్దశ పట్టనున్నట్లు వివరించారు.

వృద్ధులను ఆదరించడం అభినందనీయం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ/హనుమకొండ చౌరస్తా, జనవరి 23: వృద్ధులను ఆదరించడం అభినందనీయమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సుబేదారిలో ఎఫ్ఎంఎం సాంఘిక సంస్థ, వనం మహిళా సంఘం ఆధ్వర్యంలో సిస్టర్ రెజీనా చిన్నప్ప అధ్యక్షతన నిర్వహించిన సంఘీభావ దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వృద్ధులు, దివ్యాంగులను సంకుచిత భావంతో చూస్తున్నారని, వారి సంక్షేమం, రక్షణ అందరి బాధ్యత అన్నారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వారి కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం 300 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, హనుమకొండ వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యురాలు అనితారెడ్డి, మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చిన్నపరెడ్డి, వనం మహిళా సంఘం కార్యనిర్వాహక అధికారి సిస్టర్ నిర్మల, అధ్యక్షురాలు లూర్దు మేరీ, కో ఆర్డినేటర్లు అజయ్‌కుమార్, రవికుమార్, సుందరమ్మ, రాజేశ్వరి, శ్రీకళ, శ్రీకాంత్, కరుణ పాల్గొన్నారు. అలాగే, జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఎల్బీ కాలేజీలో నిర్వహించిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సులో నాయిని పాల్గొన్నారు.

నెక్కొండ : వేరుశనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

పంటల పరిశీలన

నెక్కొండ/సంగెం, జనవరి 23 : నెక్కొండ మండలంలోని దీక్షకుంట్ల, టీకే తండా, సూరిపల్లి, చిన్నకోర్పోలులోని పలు రకాల పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారులు పరిశీలించారు. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా గ్రామాల్లోని వేరుశనగ, వరి, పెసర్లు, మక్కజొన్న పంటలను డీఏవో ఉషాదయాళ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగం, ఏఈవోలు నాగరాజు, రంజిత్‌కుమార్‌తో కలిసి పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. అలాగే, జేడీఏ సంగెం మండలంలోని మొండ్రాయి, ముమ్మిడివరం, నల్లబెల్లి, పల్లార్‌గూడలో మక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు.

‘కాంగ్రెస్‌ను నమ్మరు’

గీసుగొండ, జనవరి 23: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని బీజేపీ వరంగల్-ఖమ్మ-నల్లగొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం ధర్మారంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు.కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కోటలో ఏర్పాట్లు

ఖిలా వరంగల్, జనవరి 23: గణతంత్ర వేడుకల కోసం ఖిలావరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం ఆర్డీవో వాసుచంద్ర, పోలీసు అధికారులు పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. వారి వెంట జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ రషీద్, తహసీల్దార్ బీ నాగేశ్వర్‌రావు, ఏసీపీ కిషన్, సీఐ సురేశ్ ఉన్నారు.

ఎన్డీఆర్ఎఫ్ సేవలు అభినందనీయం :అదనపు కలెక్టర్

మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

హనుమకొండ, జనవరి 23: ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు జరిగినప్పుడు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్) సేవలు అభినందనీయమని అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్‌లో మంగళవారం ఎన్డీఆర్ఎఫ్ హైదరాబాద్ విభాగం ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. రేడియేషన్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఏవిధంగా రక్షిస్తారనే వివరాలను ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ గౌతమ్‌కుమార్ వెల్లడించారు. ఎన్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్‌సింగ్, డీఆర్వో వైవీ గణేశ్, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం.భగవాన్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కే జయపాల్‌రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎ.నాగరాజు పాల్గొన్నారు.

‘కోట్ల’ ఆస్తి కాజేసిన ఘనుడు

బాలుడిని పరామర్శిస్తున్న మేయర్

వరంగల్, జనవరి 23: గ్రేటర్‌లో కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మేయర్ గుండు సుధారాణి అన్నారు. కుక్కల దాడిలో గాయపడి ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న చిన్నారులను మంగళవారం ఆమె పరామర్శించారు. మేయర్ వెంట జీడబ్ల్యూఎంసీ సీఎంహెచ్‌వో రాజేశ్, కార్పొరేటర్ పుర్ణాన్, బీఆర్ఎస్ నాయకుడు గుండు పూర్ణచందర్ ఉన్నారు.

ఈఎస్ఎంఎస్ యాప్‌పై అవగాహన

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు

హనుమకొండ, జనవరి 23: కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దక్షిణాది రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్ కమిషనర్లు, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఈఎస్ఎంఎస్) యాప్‌పై అవగాహన కల్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారి సంతోష్ ప్రతారియా గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈఎస్ఎంఎస్ యాప్ డౌన్‌లోడ్, లాగిన్ అయ్యే విధానంపై వివరించారు. ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని సీజ్ చేసిన వివరాలను ఈ యాప్‌లో అప్‌లోడ్ చేయడం, వాహన తనిఖీలపై జిల్లాలోని ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ స్టాటిస్టికల్ టీమ్ అధికారులకు తెలియజేశారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా పాల్గొన్నారు.

‘పది’లో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి

ఆర్‌జేడీకి డైరీ అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

హనుమకొండ సిటీ, జనవరి 23 : పదో తరగతి వార్షిక పరీక్షలో మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయ సంఘాలు బాధ్యతతో పనిచేయాలని పాఠశాల ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ 2024 డైరీని ఆర్‌జేడీకి హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఆర్‌జేడీ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పీఆర్‌యూ టీఎస్ చేస్తున్న కృషిని అభినందించారు. హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి, పలేత శ్రీహరి, ఈదునూరి రవీందర్‌రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ గఫార్, వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరునగరి శ్రీనివాస్, ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షుడు అబ్బు బుచ్చిరెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధోజు లక్ష్మణచారి పాల్గొన్నారు.

నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకం

గిర్మాజీపేట/కరీమాబాద్/ఖానాపురం/హనుమకొండ, జనవరి 23: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం స్ఫూర్తిదాయకమని విశ్వేశ్వర సంస్కృ తాంధ్ర కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సోనబోయిన సతీశ్ అన్నారు. నేతాజీ 147వ జయంతి సందర్భంగా మంగళవారం హనుమకొండ, వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. నేతాజీ ఆదర్శ పరపతి సంఘం, సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఖానాపురం మండలం ధర్మారావుపేటలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో, హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నేతాజీ జయంతి నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, పశ్చిమ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సూరసి కృష్ణ, మహేశ్, పోలపల్లి రామ్మూర్తి, చాగంటి రమేశ్, మాడిశెట్టి వరుణ్, నెల్లుట్ల సారంగం పాల్గొన్నారు.

రీసైక్లింగ్‌తో పర్యావరణానికి మేలు

నయీంనగర్, జనవరి 23: రీసైక్లింగ్ విధానంతో పర్యావరణానికి మేలని రికార్డ్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యుడు సురేశ్ అన్నారు. కిషన్‌పుర లోని మాస్టర్జీ హైస్కూల్‌లో మంగళవారం ఐటీసీ సంస్థ విద్యార్థులు వాడిన పుస్తకాలు, నోట్స్ సేకరించి వాటి విలువకు సరైన వస్తువులు అందజేశారు. ‘ఇంటర్ క్లాస్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్’ పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సురేశ్ తెలిపారు. సెంట్రల్ కో ఆర్డినేటర్ కుసుమ కవిత, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చోరీ చేసిన బంగారు గొలుసు ఇంట్లో ప్రత్యక్షం!

హసన్‌పర్తి, జనవరి 23: చోరీ చేసిన బంగారు పుస్తెల తాడును మంగళవారం దొంగలు ఇంట్లో వేసి వెళ్లిన ఘటన ముచ్చర్లలో జరిగింది. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బొమ్మడి రమాదేవి ఈ నెల 19న రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన ఒంటిమీద నుంచి పుస్తెల తాడును ఎత్తుకెళ్లారు. వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు గ్రామంలోని అనుమానితులను హెచ్చరించారు. నిందితులు మంగళవారం రమాదేవి ఇంట్లో బంగారు పుస్తెలతాడును వేసి వెళ్లారు. దీంతో పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ ఆటోల సమ్మె విరమణ

వరంగల్, జనవరి 23: స్వచ్ఛ ఆటో ఓనర్స్ కం డ్రైవర్లు సమ్మె విరమించారు. మంగళవారం బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, సీఎంహెచ్‌వో రాజేశ్‌తో కార్మిక సంఘాల నాయకులు చేసిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికుల రెండు నెలల వేతనాలను వెంటనే చెల్లించేందుకు అధికారులు అంగీకరించడంతో సమ్మె విరమించారు. కార్మికుల ఉద్యోగ భద్రతపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు అధికారులు తెలిపారు.

‘నిధులు మంజూరు చేయండి’

వరంగల్, జనవరి 23: వివిధ పథకాల కింద గ్రేటర్ కార్పొరేషన్‌కు రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్‌ను కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి జీడబ్ల్యూఎంసీకి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర పే రివిజన్ కమిటీ చైర్మన్ శివశంకర్‌ను కలిశారు. గ్రేటర్ ఆర్థిక స్థితిగతులు, ఉద్యోగుల వివరాలను అందజేశారు.

నేడు భవనం ప్రారంభం

కాజీపేట, జనవరి 23: కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో కొత్తగా నిర్మించిన రైల్వే దవాఖాన భవనానాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ బుధవారం ప్రారంభించనున్నట్లు స్థానిక రైల్వే అధికారులు తెలిపారు. చేపట్టిన పలు రైల్వే అభివృద్ధి పనులను పరిశీలించి, పలు కార్యాలయాలను ఆయనతో పాటుగా ముఖ్య అధికారుల బృందం తనిఖీలు చేయనున్నట్లు సమాచారం.

వ్యక్తికి తీవ్ర గాయాలు

నడికూడ/హసన్‌పర్తి: ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన అంబాల-నాగారం రోడ్డులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన బూర రాజ్‌కుమార్(36) హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. డ్యూటీ ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తుండగా నాగారం దాటిన తర్వాత పరకాల నుంచి హనుమకొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. రాజ్‌కుమార్‌కు తీవ్రగాయాలు కావడంతో ఎంజీఎం దవాఖానకు తరలించారు.

గణతంత్ర పరేడ్‌కు అఖిల

చెన్నారావుపేట: జోజిపేట నారాయణ తండాకు చెందిన బానోత్ అఖిల ఢిల్లీలో జరుగనున్న రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైంది. ఆమె డిగ్రీ ఫస్టియర్ చదువుతున్నది.

మాట్లాడుతున్న డీపీవో జగదీశ్

పకడ్బందీగా జీపీడీపీ రూపొందించాలి

శాయంపేట, జనవరి 23: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని డీపీవో జగదీశ్వర్ అన్నారు. 2024-25 జీపీడీపీ తయారీపై ఆత్మకూరు, శాయంపేట, నడికూడ, పరకాల, దామెర పంచాయతీ కార్యదర్శులకు శాయంపేటలోని రైతు వేదికలో మంగళవారం శిక్షణ నిర్వహించారు. హసన్‌పర్తి ఎంపీవో రవిబాబు, డీపీఎం రాజు శిక్షణ ఇచ్చారు. జీపీలు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించేలా ప్రణాళికలు పక్కాగా ఉండాలన్నారు. సమావేశంలో డీఎల్పీవో సుదర్శన్, ఎంపీవోలు రంజిత్, అష్జల్, భాస్కర్, చేతన్ పాల్గొన్నారు.



గండ్ర జ్యోతికి స్వాగతం పలుకుతున్న నాయకులు

‘ఆలయాలపై రాజకీయం చేయొద్దు’

నెక్కొండ, జనవరి 23 : ఆలయాలపై రాజకీయం చేసే నాయకులకు దేవుడే గుణపాఠం చెబుతారని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. భూపాలపల్లి నుంచి గండ్ర జ్యోతి చేపట్టిన పాదయాత్ర నాలుగో రోజు మంగళవారం నెక్కొండకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీపీ జాటోత్ రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నాయకులు స్వాగతం పలికారు.

కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

పూజలు చేస్తున్న దేవాదాయ శాఖ స్థపతి శ్రీవల్లీ నాయగం

భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ స్థపతి శ్రీవల్లీ నాయగం

వరంగల్, జనవరి 23: భద్రకాళీ అమ్మ వారిని దేవాదాయ, ధర్మాదాయ శాఖ స్థపతి శ్రీవల్లీ నాయగం దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి వచ్చిన ఆయనకు ఈవో శేషుభారతి, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి, ప్రసాదాలు అందజేశారు. దేవాదాయ శాఖ ఈఈ దుర్గాప్రసాద్, వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతారావు, డీఈ రమేశ్‌బాబు, ఏఈ చందర్‌రావు, సూపరింటెండెంట్ వీరస్వామి పాల్గొన్నారు.

పాకాల ఆయకట్టుకు సాగునీరు

ఖానాపురం, జనవరి 23: యాసంగిలో పూర్తిస్థాయి పాకాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నట్లు ములుగు సీఈ విజయ్‌భాస్కర్‌రావు, నర్సంపేట ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. వారు మంగళవారం మాట్లాడుతూ యాసంగి సాగుకు నీటిని అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం పాకాల సరస్సులో 1.685 టీఎంసీ నీరు నిల్వ ఉందన్నారు. రామప్ప నుంచి పాకాల ప్రాజెక్టుకు 4 రోజులుగా 3 మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నట్లు పేర్కొన్నారు.



శ్రీనివాస్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ

ఐనవోలు/కరీమాబాద్, జనవరి 23: మండలకేంద్రానికి చెందిన నందనం సొసైటీ డైరెక్టర్ వడిచెర్ల శ్రీనివాస్‌కు పలువురి ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, కొండేటి శ్రీధర్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ మాజీ మేయర్ స్వర్ణా రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్, దొమ్మాటి సాంబయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం రవి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ, ఎంపీపీ మధుమతి, వైస్ ఎంపీపీ మోహన్, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పరామర్శ